# నీలి కలలు

★

రచన: శ్రీమతి నందివాడ పద్మావతి



బ్రాంపపై కూర్చుని చిరిగిన నీలంరంగు నేత చీర కుట్టుకుంటోంది నీలిమ. కళ్లు దానివైపే చూస్తున్నా ఏవో కలల్లో విహరిస్తున్నాయి. పాతస్మృతులు కలల్లా కళ్ళల్లో మెదులుతున్నాయి. నీలిమ కళ్ళలో ఆ చీర స్థానము నీ బ్లూ నైలక్స చీర మెరిసింది.

'రా నీలూ! పిక్చరుకి టైమ్ అవుతోంది.' అన్నాడు శ్రీధర్. బ్లూ నైలక్స్‌సారీ, దానికి మేచ్ అయ్యే అదే రంగు బ్లౌజు ధరించి, చేతికి నీలిరంగు గాజులు, ఒక చేతికి గోల్డుచైన్ వాచ్‌తో నీలకాంతలా మెల్లగా నడుస్తూ అమ్మా నాన్నలతో చెప్పి మెట్లు దిగి, అప్పటికే గేటు దగ్గర నిలబడ్డ శ్రీధర్, తమ్ముడు శీనుతో బయలుదేరింది.

వారు వెళ్లినవైపే చూస్తూ చిరునవ్వు నవ్వుతున్నారు జగన్నాథంగారు. ఇంతలో రుక్మిణమ్మగారు రుసరుసలాడుతూ వచ్చి, 'ఏమిటి చూస్తున్నారు సంబంధం! ఆ మూడుముళ్ళూ పడేవరకూ జాగ్రత్తగా ఉండాలని నేను చెప్పినా మీ తండ్రీ కూతుళ్ళకి చెవికి ఎక్కడంలేదు. కళ్లు భూమిమీద నిలవడంలేదు. ఒకవేళ కర్మకాలి ఈ సంబంధంఅవకపోతే, ఈజన్మలో పెళ్ళవుతుందా? అంటూ తన అయిష్టతను వెళ్ళడించి, రుసరుసలాడుతూ వచ్చినంత వేగంగా వెళ్లిపోయింది.

'ఆఁ నీకు మరీ చాదస్తం! ఎవడికోసం చేసుకోడు నా కూతుర్ని. నాకూతురికి ఏం తక్కువైందని చేసుకోడు అయినా మెచ్చుటపడి ఒక్క సినిమాకి వెళ్తామంటే, తోడు శీనుని ఇచ్చి మరీ పంపిస్తున్నాను. నాకు మాత్రము తెలియదూ! అది ఎవరి కూతురనుకున్నావ్ నాకూతురు నిప్పులాంటి మనిషి. అని భార్యవైపు గర్వంగా చూసి అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

'ఇదేం ప్రారబ్ధమో చెప్తే నామాట వినరు. అనుభవిస్తే కాని తెలియదు. ఆవిడ నాకు వేలకువేలు కట్నం కావాలి, లేకపోతే చేసుకోనంటే ఏంచేస్తారీయన. అమాయకురాలయిన దాని జీవితం నాశనంకాదూ' అనుకుంది. హాస్టల్లో చదువుతున్న శ్రీధర్ ప్రతివారము వచ్చేవాడు. తనను సినిమాకైనా, పార్కుకైనా రమ్మనేవాడు కానీ అమ్మ అయిష్టానికి బెడిసి, ఏ రెండు మూడుసార్లో తప్పనప్పుడు వెళ్ళేది. లేకపోతే ఏదోసాకు చెప్పి తప్పించుకునేది.

ఆ వేసవిలో పెళ్ళి చేసేద్దామని ముహూర్తాలు పెట్టుకుందామని, జగన్నాథరావు రాసిన ఉత్తరానికి జవాబు వారంరోజుల్లో వచ్చింది. తనకున్న ఒక్కగా నొక్క పిల్ల సంబంధం కుదిరిందనీ, ఆ అమ్మాయికి 10 వేలరూపాయల కట్నానికి ఒప్పుకున్నామనీ, శ్రీధర్‌కు కూడా సంబంధం వచ్చిందనీ, 15 వేలు కట్నం ఇస్తామన్నారనీ పోనీ పిల్లవాడు ఇష్టపడ్డాడు కనుక 10 వేలు అమ్మాయికి నే నిచ్చే కట్నం డబ్బు నీవు సద్దుతే వెంటనే ముహూర్తాలు పెట్టుకొందామని రాసింది శశిరేఖమ్మ. ఆ వుత్తరం చూసి అపరరుద్రుడయాడు జగన్నాథరావు. నా కూతురికి సంబంధం దొరక్కపోదు. ఈ సంవత్సరమే చేస్తాను రాజాలాంటి సంబంధం. దాని సంబంధం ఓలెక్కా ఎంత మోసం చేసింది. అయినా నిరూపిస్తాను, ఈ జగన్నాథం ఎలాంటివాడో!' అంటూ చిందులు వేసాడు.

ఆ రోజుతో తన మౌనంగా మనస్సులో నిర్మించుకున్న ఆశలు అడియాశ లయ్యాయి. తన కలల స్వప్నం చెరిగింది. వెంటనే ఆత్మహత్య చేసుకోవాలనుకుంది కాని ఆ ప్రయత్నాలన్నీ వ్యర్థమయ్యాయి తప్పదు, యాంత్రికంగా జీవించడం తప్పదని నిర్ణయించుకొని జీవితంలో పెళ్ళి చేసుకోకుండా జీవితాంతంకన్యగానే ఉండిపోవాలని అనుకుంది కానీ ఆ ఆశా నిరాశే అయ్యింది.

అన్నట్లుగానే శశిరేఖమ్మ రెండు పెండ్లిలూ వేసవిలో జరిపించింది. శుభలేఖలు పంపింది, అవి చూసి మళ్ళీ ఇంట్లో పెద్ద యుద్ధమే రగిలింది.

'మొదట్నుంచి నేను చెబితే విన్నారుకారు తండ్రీ కూతుళ్లు, నామాట వింటే ఈ దుస్థితి తప్పేది. ఆనాడు పెడచెవిని పెట్టేరు' అంటూ సాధించడం మొదలు పెట్టింది.


'ఇప్పుడు ముంచుకుపోయిం దేమిటీ! నే నింకో సంబంధం చూసి ఈ సంవత్సరము లోపలే పెండ్లిచేయక పోతే నన్నడుగు' అంటూ వెంటనే సంబంధాలు కోసం వేట ప్రారంభించారు.

ఇరుగుపొరుగు అమ్మలక్కలు వచ్చి, మీ శ్రీధరానికి పెళ్ళయిందిటకదూ! అదేం అమ్మా బంగారంలాంటి అమ్మాయిని వదులుకున్నారు, కాలమహిమమ్మా! అయినా నీలికేం తక్కువ! ఎవరైనా కళ్ల కద్దుకొని చేసుకుంటారు అంది ఒకావిడ.

డబ్బుతో అవమానం కొనగలమమ్మా! ఆ పిల్లను చూసాంకదూ! కొంచము కాలువంకర, నల్లగా ఏమీ బాగులేదు, పొరల్లా పళ్ళు, ఆ అమ్మాయిగానూ, మన నీలి ముందు తీసికట్టేనమ్మా! డబ్బు చూసి చేసుకుంది కానీ! అంటూ సానుభూతిని వలకపోసినవారే గుమ్మం దిగగానే.

ఆ డాక్టరు అల్లుడిని ఊరికే కట్నం లేకుండా చేసుకోవాలని ఎన్ని ప్లానులు వేసారు. దేనికైనా అంతం ఉందికదా! కానీ ఖర్చులేకుండా పెళ్ళిఅయిపోతుందికదా అని ఏం మురిసిపోయారు? ఎంత విరగబడిపోయారు. ఇంటిల్లి పాదీ. దానికి పెళ్ళయినపుడు చూద్దాం. ఊరికే ఎవడు చేసుకుంటాడు? వాళ్ళు పెళ్ళి చేయగలరా? ఎర్రగా బుర్రగా ఉండగానే సరి! అంటూ వాళ్ళకి వినిపించాలనే అనేవారు చాటుగా.

ఇంక జగన్నాథంగారి పని మరీ సరి వీధిలోకి వెళ్ళితే చాలు 'ఇతని నక్కజిత్తులు చెల్లెలు దగ్గర పనిచేయలేదు, అయినా వీడేమిటి పెళ్లి చేయడమేమిటి? చేసినపుడు చూద్దాం అని వినపడేటట్లే అనేవారు వెనకాల. వాళ్ళమాటలు వింటున్న అతనికి ముఖఅవమానం అభిమానంతో కృంగిపోయేది, కాని దానిని లోపలే ఇముడ్చుకొని, కూతురు ఎక్కడ బాధపడుతుందో అని, నీకేం భయంలేదమ్మా! వాడి తాతలాంటి సంబంధం తెస్తాను, నువ్వేం బెంగపడకు అంటూ తేలిగ్గా మాట్లాడేరువా,



కాని ఆయన మనస్సులో బాధ తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి తనది. తనవారిని ఈ నూటీపోటీ మాటలనుంచి తప్పించాలంటే, తప్పక తను వివాహం చేసుకోవాలి, అని మనస్సులో నిర్ణయించుకొంది. తన కిలాగా పెళ్ళి చేసుకున్నా, చేసుకోకపోయినా జీవితంలో సంతోషం లేదు. పోనీ తనవారికోసమైనా, వాళ్ల తృప్తికి, సాటివారితో వారు చులకన కాకుండా ఉండడానికైనా పెండ్లి చేసుకోడానికి అంగీకరించాలని నిర్ణయించుకొంది.

జగన్నాథంగారు సంబంధాలు చూడసాగారు. బ్యాంకులో పనిచేస్తున్న అబ్బాయి ఉన్నాడని విని, వాళ్ళింటికి వెళ్ళేడు. అతని తలిదండ్రులు 5 వేలు కట్నం లాంఛనాలు ఇస్తే, పిల్లను చూసి నచ్చితే చేసుకుంటాము లేకపోతే మీకూ శ్రమ, మాకూ శ్రమ అన్నాడు. ఆ విధంగా ఆ సంబంధానికి నీళ్ళు వదులుకున్నారు. అలాగే రెండు మూడు సంబంధాలు చూశారు. కాని వేలలో కట్నాలు అడుగుతున్నారు. తూగలేక నిస్పృహ చెందారు, ఆ సమయంలోనే రైల్వేలో కళాసీగా ఒక కుర్రాడు పనిచేస్తున్నాడని తెలిసి, ఆ సంబంధం చూడటానికి వెళ్ళాడు. పిల్లవాడు బాగానే వున్నాడు. త్వరలో ఫిటర్ అయే అవకాశము ఉంది. తల్లితండ్రులకి ఒక్కడే పిల్లడు. స్వంతవూరు పల్లెటూరులో ఇల్లు, కొద్దిగా భూమి ఉంది. వ్యవసాయం చేస్తూ తలిదండ్రులు అక్కడే ఉన్నారు.

పిల్లను ఆ పిల్లాడికి చూపించారు. పిల్ల నచ్చింది. మా పెద్దవాళ్ళతో మాట్లాడండి అన్నాడు ఆ అబ్బాయి. ఈ సంబంధం నిశ్చయమైతే చాలునని వేయిదేముళ్ళకి మొక్కి, ఆ పిల్లవాడు ఇచ్చిన అడ్రసు పట్టుకొని వాళ్ళ వూరు బయలుదేరాడు. వారు పిల్లాడికి నచ్చింది కనుక, ఒప్పుకొంటున్నామనీ, అతికష్టంమీద వెయ్యిన్నూటపదహార్లు కట్నానికి ఒప్పుకుని, పిల్లని చూసి తాంబూలాలు పుచ్చుకుంటామని అన్నారు.


ఎంతో సంతోషంతో ఇంటికివచ్చి జరిగినదంతా చెప్పి, 'అమ్మా! నీ అదృష్టం బాగుంటే త్వరలోనే ఫిటర్ అవుతాడమ్మా. నీకు మనస్ఫూర్తిగా ఇష్టమైతే చెప్పమ్మా' అన్నాడు.

తన అదృష్టం బాగుంటే ఇలా జరిగేదికాదు అనుకొని తండ్రిని బాధించడం ఇష్టంలేక 'అలాగే మీ యిష్టం నాన్నా' అంది

తల్లికూడా ఈ సంబంధంకంటే వేరుమార్గం లేదని అంగీకరించింది,

పల్లెటూరిలో ఉన్నఇల్లు తాకట్టులోఉంది. నీలి వృష్టి వచ్చినప్పుడు రుక్మిణమ్మగారికి జబ్బుచేసింది. అందుచే మందుల కు వైద్యానికి డబ్బు కావలసి ఆ ఇల్లు తాకట్టుపెట్టాడు ఆ ఊరి రణంవద్దనే. ఆ తరువాత పురుళ్ళకీ, అడపా దడపా ఖర్చులకీ ఆ ఇంటిపై ఋణం తేవడంతో బాగా పెరిగిపోయింది, ఇప్పుడు దానిపైఋణం ఎలాగూ పుట్టదు. దానిని పూర్తిగా అమ్మివేసి, ఆ డబ్బుతో పెళ్ళిచేయాలని నిశ్చయించుకొని బయలుదేరారు. కరణమే ఆఇంటిని తాకట్టుపెట్టడంతో, అమ్మతాననగానే తనబాకీ వడ్డీతో సహా తీసుకుని రెండు వేలు చేతిలోపెట్టి, ఇల్లు తన పేర రాయించుకున్నాడు. ఆ డబ్బు పట్టుకుని ఇంటికివచ్చి, ఈరెండు వేలతో పెళ్లి ఎలాగా కాదు. మరొక వెయ్యి రూపాయలు కావాలి. ఎక్కడనుంచి వస్తాయి అని తల

అందానికి మన్నికకు...
''ఐడియల్'' బనియన్లనే
ఉపయోగించండి




♦ ఐడియల్ ఇజిప్షియన్ ♦ స్మార్ట్ ఫైన్
♦ రాక్సీ ఫైన్ (బిడ్డలకు)
——: తయారించువారు :——
IDEAL HOSIERIES
Municipal Office St., TIRUPUR 4

పట్టుక కూర్చున్నారు జగన్నాథంగారు. తండ్రి బాధ చూసి, తను పెండ్లికి వప్పుకోవడమే తప్పేమోఅని ఎంతో బాధపడింది.

అడగరానివారినికూడా చెయ్యి చాచి అప్పు ఇవ్వమని అడిగేరు. కాని లాభంలేకపోయింది. తండ్రి పడే బాధ చూచి మౌనంగా దుఃఖించడం తప్ప ఏమీచేయలేక పోయింది తను. ఆఖరికి కాబూలీవాలాదగ్గర అప్పుతెచ్చి ఎలాగో పెళ్ళి అయిందనిపించాడు.

ఉన్నవారు అత్తగారు, మామగారే అయినా వారే ఎన్నోవిధాల తండ్రిని సాధించారు, ఈమాత్రము పెండ్లి చేయలేనివారు అసలు ఎందుకు వప్పుకున్నారని నానా మాటలూ అన్నారు. మర్యాదలోపం జరిగిందని తను ఎవరి తృప్తికొరకు, హేళనలనుంచి తప్పించాలని చూసిందో, పెండ్లి చేసుకుందో వారే తనవలన మరింత హేళన కాబడటం ఎంతో బాధ అనిపించింది. వారికి ఆ తృప్తికూడా లేకపోయిందని విచారించింది.


పెండ్లి అయిన తరువాత భర్తమాత్రము ఆప్యాయముగా చూసుకొంటున్నా, తను ఎవరి సంతోషము కోరుకుందో వారినే ఏమైనా చులకనగా మాట్లాడితేసహించలేక, చేసేది ఏమీచేయలేక మౌనంగా దుఃఖిస్తుంది.

తన కలల స్వప్నం ఏనాడో కరిగిపోయింది. పోనీ తను కోరుకున్న వారికికూడా సుఖ సంతోషాలు లేకుండా పోయాయి తనవలన. తన బ్రతుకు నిరర్థకముగాను, యాంత్రికముగాను జీవించుట తప్పదు. తనలో ఆశల ప్రతినిధి, సొగ్గాల కోమలి, కలల ప్రతీక అయిన నీలిమ ఏనాడో చనిపోయింది. నేటి నీలిమకు ఆశ లేదు, ఆవేదన లేదు, ఆనందము, సుఖదుఃఖాలకు అతీతమైనదీ. కానీ ఒకే ఒక్క ఆశ. ఒకే ఒక్క క్షణంకోసం నిరీక్షణ, ఒకే ఒక్క కోరిక అదే మృత్యువు రాక.

సైకిల్ బెల్ మ్రోగడంతో తృళ్ళిపడి వాస్తవంలోకి వచ్చింది. లేత నీలంరంగులో ఊహించుకొన్న గోడలు మసబారి, బక్కసున్నం రాలిపోయి, నెరామరకలు, కాటిక మరకలతో వికృతంగా కనబడ్డాయి. కర్టెనుతీయడానికి వెళ్ళిన నీలిమ కళ్ళకి బ్లూనైలాన్ కర్టెన్‌కి బదులు భర్త నీలంది అంచుగల చిరిగినదీ కట్టివుంది. కర్టెనుతీసి, తలుపుతీసిన నీలిమ కళ్ళకి స్కూటర్ దిగుతున్న ఫుల్ ట్వీడ్ బ్లాకలర్ డ్రస్‌లో నుండుటకుబదులుగా, డొక్కు సైకిల్‌తో రైల్వే కళాసి, నీలిరంగు నిక్కరు, లాల్చీతో సిల్వర్ కేరేజ్ చేతికందిస్తూ, ఏమిటంత పరధ్యానం నేను రోజూ చూస్తున్నవాడినేగా అన్న భర్త మాటలతో పూర్తిగా వాస్తవంలోకి వచ్చింది కలలు కలిగిన నీలిమ.


Phone : 22168 Grams : "PALASIRAMA"


మా తయారింపులు :



"SVF" ఎలెక్ట్రికల్ మోటారులు

"SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు

స్లైడ్‌రీల్స్ మరియు W-1 స్ప్లిట్‌పుల్లీస్



మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను, అతి సులువుగా సరఫరా చేయగలదు

: వివరములకు :

SRI VENKATESA FOUNDRY
9/152, Patel Road,
COIMBATORE-9.

Sales Branch :
SRI VENKATESA FOUNDRY
12-A, Thambu Chetty St., Madras-1.